# ప్రధాని మోడీకి బిజెపి శ్రేణుల పాలాభిషేకం

### జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్

**ఖానాపూర్ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి ):** కేంద్ర ప్రభుత్వం ద్వారా కిసాన్ సన్మానిధి పథకం కింద 6వెల రూపాయలు చెల్లిస్తున్న దాన్ని నాలువేలకు పెంచి 10వేలు ఇస్తున్న సందర్భంగా ప్రధాని మోడీకి కృతజ్ఞతగా ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో జిల్లా అధ్యక్షుడు రితిష్రాథోడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు











నూతన సంవత్సరం అంటే గుర్తుకొస్తున్నాయి...

## గ్రీటింగ్ కార్డులు

**చేతిరాత శుభాకాంక్షల తో దాగిన అనుబంధాలు**

**వాట్సాప్ స్టేటస్ లో మసక బారిన మనుషుల స్పర్శ**

**ఒక్క కార్డు వెనుక వేల జ్ఞాపకాలు**

**ఫోన్ స్క్రీన్ లో చిక్కుకున్న స్నేహం**

**ఇప్పుడున్నంత టెక్నాలజీ లేకున్న చేతిరాతతో తెలిపిన రోజులే బాగున్నాయి..**

09




కొత్త సంవత్సరం..
కోటి ఆశలు
జోరందుకున్న మద్యం, మాంసం విక్రయాలు
కేక్‌లకు భలే గిరాకీ
ఆనందోత్సవాల్లో మునిగి తేలిన యువత
మార్కెట్‌లో న్యూ ఇయర్ సందడి

కొత్త సంవత్సరానికి కొంగొత్త ఆశలతో జిల్లా వాసులు స్వాగతం పలికారు. 2025 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ.. 2026కు స్వాగతం పలుకుతూ బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు పట్టణంతో పాటు జిల్లావ్యాప్తంగా యువత కేరింతలతో హంగామా చేశారు. తమ ఆశలు ఫలించాలని, కోరికలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ న్యూ ఇయర్‌కు వెల్‌కమ్ చెప్పారు. ఈ సంవత్సరంలో మంచి వర్షా లు కురిసి పంటలు పండాలని రైతులు, వ్యాపారాలు వృద్ధి చెందాలని వ్యాపార వర్గాలు, వేతనాలు పెరగాలని ఉద్యోగులు, పోస్టులు భర్తీ చేయాలని నిరుద్యోగులు, ప్రజల్లో తమ పలుకుబడి పెరగాలని రాజకీయ నాయకులు.. ఇలా ఎవరికి వారు తమ ఆశలు. ఆశయాలు నెవరేరాలని నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

11

## మస్కాపూర్ పదవ తరగతి విద్యార్థి పరీక్షలో ప్రతిభ




**ఖానాపూర్ డిసెంబర్ 31( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లాలో నిర్వహించిన తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం 10వ తరగతి గణిత పరీక్షలో ఖానాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాస్కాపూర్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి డి. శ్వంత్ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ప్రథమ ర్యాంకును సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న యశ్వంత్‌కు అవార్డును అందజేశారు. అలాగే విద్యార్థిని ఉత్తమంగా తీర్చిదిద్దిన గైడ్ ఉపాధ్యాయులు జాడి శ్రీనివాస్ తోపాటు ఫరాజ్ ని డిఇ ఓ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి విజయంలో ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా తెలిపారు.

## మున్సిపాలిటీ ఎన్నికల ముసాయిదా ఓట్ల జాబితా తయారీపై సమీక్ష సమావేశం

11



# కార్మికుల హామీల అమలుకు ఐఎన్‌టీయూసీ నిరంతర పోరాటం

**అక్కసుతో విమర్శలు చేసే వారికి కార్మికులు తగిన సమాధానం ఇస్తారు**

**ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్**



**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** కార్మికుల హామీల అమలుకు ఐఎన్‌టీయూసీ నిరంతర పోరాటం చేస్తున్నదని తమ యూనియన్ పియా అక్కసుతో విమర్శలు చేసే వారికి కార్మికులు తగిన సమాధానం ఇస్తారని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ స్పష్టం చేశారు శ్రీరాంపూర్ ఏరియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఇప్పటికే రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, కార్మికుల సమస్యలు మరియు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై గంభీరంగా చర్చించకుండా, ఐఎన్‌టీయూసీ పై , కాంగ్రెస్ ప్రభుత్వంపై కొందరు అక్కసుతో విమర్శలు చేయడం దురదృష్టకరమని తీవ్రంగా మండిపడ్డారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత ఒక సంవత్సరం తర్వాత స్ట్రక్చర్ మీటింగ్ ఏర్పాటు చేసినప్పటికీ, అందులో పాల్గొని కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి, ఆ సమావేశాన్ని బహిష్కరించడం సిగ్గుచేటు చర్య అని విమర్శించారు. అనంతరం ప్రాతినిధ్య సంఘంగా ఐఎన్‌టీయూసీ చొరవ తీసుకుని మళ్లీ సమావేశం ఏర్పాటు చేయించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సహకారం పొందుతూ, అదే పార్టీని బహిరంగంగా దూషించడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో చర్చించి 35 నుంచి 40 సంవత్సరాలకు వయో పరిమితి పెంపు, కాంట్రాక్టు కార్మికులకు బోనస్, కోటి రూపాయల ప్రమాద బీమా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వంటి అనేక కీలక సంక్షేమ పథకాలను అమలు చేశామని గుర్తు చేశారు. అలాగే, గత వారం హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లను కలిసి, కార్మికుల సొంత ఇంటి పథకం, పర్క్స్‌పై ఆదాయపన్ను మాఫీ వంటి ఎన్నికల హామీల అమలుకు సంబంధించి విస్తృతంగా చర్చించామని తెలిపారు. అలాగే ప్రధానంగా చర్చించిన అంశాలను వివరించారు సిఐఎల్ ఉద్యోగులు, సింగరేణి అధికారులకు మాదిరిగా, సింగరేణి ఉద్యోగులకు కూడా పర్క్స్‌పై ఆదాయపన్ను మినహాయింపు కల్పించాలన్నారు. కార్మికుల సొంత ఇంటి పథకాన్ని వెంటనే అమలు చేయాలని, అలియాస్ , మారుపేర్ల మార్పుకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కార్పొరేట్ మెడికల్ బోర్డు (సి ఎంబి) పనితీరులో సంస్కరణలు చేపట్టాలని, 31, జూలై, 2025 న సిఎంబి సమీక్ష నిర్వహించి, మెడికల్ అటెండెన్స్ రూల్స్‌లో అవసరమైన సవరణలు చేయాలని కోరడం జరిగిందన్నారు 3 వేల 700 కు పైగా పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసుల పరిష్కారానికి ఒక్కసారి లోక్ అదాలత్ నిర్వహించాలని, విజిలెన్స్ విభాగంలో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని,ఉపాధి భద్రత, ఇంధన భద్రత దృష్ట్యా కొత్త బొగ్గు గనులను ప్రారంభించాలని, తొలగించబడిన సింగరేణి కార్మికులకు ఒకసారి మానవీయ దృక్పథంతో పునర్నియామకం కల్పించాలని, జీవిత భాగస్వామి కేసులు సహా, డిపెండెంట్ ఉద్యోగాలకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరామన్నారు .ఈ అన్ని అంశాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని ఐఎన్‌టీయూసీ నాయకులు డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, గత పదేళ్లుగా సింగరేణిని దోచుకున్న బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘ అధ్యక్షురాలిని ఆ పార్టీ బహిష్కరించి, మరో బాధ్యత లేని సంఘంలో గౌరవ అధ్యక్షురాలిగా నియమించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

# మంచిర్యాల కార్పొరేషన్ లో ఎగరేది కాషాయ జెండానే

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** త్వరలో జరుగనున్న మంచిర్యాల కార్పొరేషన్ లో ఎగరేది కాషాయ జెండానే అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ధీమా వ్యక్తం చేశారు .మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బుధవారం బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ నాయకుల, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు జరిగినా గెలిచేది బీజేపీ పార్టీ మాత్రమే అని, గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడినప్పటికీ శాశ్వత డంపింగ్ యార్డ్ లేక వార్డుల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుందని, వరద ముంపు ప్రాంతాల్లో ఇప్పటికీ శాశ్వత పరిష్కారం చూపలేదని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ ను బీజేపీ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, రంగ శ్రీశైలం, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, మోటపలుకుల తిరుపతి, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, పబ్బతినేని కమలాకర్ రావు, ఆకుల అశోక్ వర్ధన్, బొడ్డు రఘునందన్, వైద్య శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ బొగ్గుని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సన్మానాలు

**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ఆవరణ లో పెట్టం సారయ్య అనే ఈపి ఆపరేటర్ ఉద్యోగి పదవి విరమణ సందర్భంగా బుధవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యం లో పెట్టం సారయ్య దంపతులను నాయకులు ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ , భారతీయ రాష్ట్ర సమితి పట్టణ అధ్యక్షులు సుబ్బన్న, మాజీ కౌన్సిలర్ తిరుపతి , శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మహిపాల్ రెడ్డి, పిట్ సెక్రెటరీ గద్దం సుధాకర్, మాజీ ఫిట్ సెక్రెటరీ పెంట శ్రీను, సీనియర్ నాయకులు భాస్కర్ రావు , అసిస్టెంట్ సెక్రటరీ జంగా రమేష్, బ్రాంచి జెంట్ సెక్రెటరీ , ఆర్గనైజింగ్ సెక్రటరీ క్రాంతి, రామగిరి సంపత్ అనిరుద్ పవన్ కుమార్, బుర్ర శ్రీనివాస్ ,రాజ్ కుమార్ ,అగ్గు తిరుపతి ,వెంకటేశ్వర్లు, సుధాకర్ సమ్మయ్య, చిన్నయ్య లక్ష్మీనారాయణ ,అంజిత్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు . ఆర్కే న్యూ టెక్ గనిలో జరిగిన ఇలాంటి కార్యక్రమంలో కేంద్ర కార్యవర్గ సభ్యులు ఎండి లాలా , బుద్ధి ప్రసాద్ బిట్ కార్యదర్శి జైపాల్ రెడ్డి అసిస్టెంట్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్ , ఆర్కే సెవెన్ గనిలో పిట్ కార్యదర్శి రాజు నాయక్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి పాదం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తత్కాలికంగా స్కూల్ బిల్డింగ్ లో సేవలు



కెరమేరి డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి) : కుంరం భీమ్ (ఆసిఫాబాద్) జిల్లా కెరమేరి మండల కేంద్రంలోని సుర్దాపూర్ గ్రామపంచాయతి కార్యాలయం కొత్తగా మంజూరు భావనము అయినందుకు ఇప్పుడు ప్రస్తుతము ప్రాథమిక పాఠశాల స్కూల్ బిల్డింగ్ లో సేవలు తత్కాలికంగా జరుగుతాయని గ్రామ కార్యదర్శి తరుణ్ గౌడ్ గ్రామ ప్రజలఅందరికి చెప్పడం జరిగింది

## వ్యాపారవేత్త ద్వారా నష్టపోయిన రైతులకు డబ్బులు ఇప్పించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా దండేపల్లి గ్రామంలోని వ్యాపారవేత్త ద్వారా నష్టపోయిన రైతులకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చొరవతో 70 మంది రైతులకు 46 లక్షల లక్షల రూపాయలను ఇప్పించడం జరిగింది. పట్టణం లోని పద్మనాయక ఫంక్షన్ హాల్, కాలేజ్ రోడ్ లో బుధవారం జరిగిన ఒక కార్యక్రమం సందర్భంగా ఈ సొమ్మును ఎమ్మెల్యే అందేలా చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఇంకా మిగిలిన రైతులకు కూడా దశల వారిగా డబ్బులు ఇప్పించడం జరుగుతుంది వారికి భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ లు కూడా పాల్గొన్నారు .

## సీఎం సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యము

**మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గం లో సీఎం సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల పట్టణం కాలేజ్ రోడ్ లో గల పద్మనాయక ఫంక్షన్ హాల్ లో బుధవారం మంచిర్యాల నియోజకవర్గంలోని మంచిర్యాల నియోజకవర్గం లో సీఎం సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ , కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , మాజీ జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ లతో కలిసి పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని, సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు .మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ల చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కులు, కళ్యాణ లక్ష్మి అండ్ షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు .మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి 10 లక్షల 97 వేల 500 రూపాయల విలువైన చెక్కులను పంపిణీ



చేశారు . అలాగే మంచిర్యాల, హాజీపూర్ మండలానికి చెందిన 138 మంది లబ్ధిదారులకు 1 కోటి ,38 లక్షల 16 వేల 008 రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సంబంధిత అధికారులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ , దేవాపూర్ అదాని సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షులు కొక్కిరాల సత్య పాల్ రావు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత మొహాలు బోరు కొడుతుందా..?

- కొత్త మొహాలకు ప్రాధాన్యత పదవులెందుకు
- బీద వాడికి పరిమితం అయిన కాంగ్రెస్ జెండా
- పనితనం కొందరిది పెత్తనం పదవులు మరి కొందరికి:నారాయణ
- పార్టీలో ముప్పై సంవత్సరాలుగా ఉన్న వారికి పంగనామం
- వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియామకాల్లో తెలియని రహస్యం
- మూకుమ్మడిగా పార్టీ వీడనున్న కాంగ్రెస్ శ్రేణులు
- పైసా వసూల్ పదవుల వలా కొనసాగుతుందా అనేది తేలాల్సి ఉంది

**ఆసిఫాబాద్, డిసెంబర్31 (ప్రజాజ్యోతి):** కష్టపడిన వారికి ఫలితం లేదని ఇది చూస్తే తెలుస్తోంది. పనితనం కొందరిది పెత్తనం పదవులు మరి కొందరికి ఇది ఎంత వరకు సమన్యాయం అని వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ ధ్వజమెత్తారు. కొందరు కొత్తగా పదవులను ఎలాగైనా దక్కించుకోవాలని అధికార కాంగ్రెస్ పార్టీని వాడుకుంటున్నారని, అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంటనే అధికార పెత్తనంతో పాటుగా పదవులు సైతం వారినే వరిస్తున్నాయని ఆరోపించారు. ఇలా అయితే రానున్న రోజుల్లో మూకుమ్మడిగా పార్టీని వీడాల్సి వస్తుందని తేల్చి చెప్పారు. ఎల్లకాలం పార్టీలో ఉన్న వారిని పక్కన పెట్టడం సరికాదన్నారు.పనితనం కొందరిది అయితే పెత్తనం పదవులు జోత్తవారికా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పార్టీ అధిష్ఠానం తగు చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల నియామకంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న వ్యక్తికి డైరెక్టర్ పదవి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అదే విధంగా పార్టీలో 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్యకర్తలకు పదవి ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్న వ్యక్తికి కేటాయించడం సరికాదన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి



మొన్న వచ్చిన వారికి చైర్మన్ పదవి అప్పగించారని వాపోయారు. శ్యామ్ నాయక్ వర్గాలకు చెందిన వ్యక్తులకు డైరెక్టర్లుగా పదవులు ఇవ్వడం సమంజసం కాదని భావించారు. కనీసం మండల అధ్యక్షులకు, సీనియర్ కార్యకర్తలకు,నాయకులకు నియోజకవర్గ ఇంచార్జ్ శ్యామ్ నాయక్ మండలంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమకు సమీప కాంగ్రెస్ పార్టీ కార్యకర్త,నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ దీపక్ ని అడిగి డైరెక్టర్ల పేర్లను ఖరారు చేయడంతో మీడియా సమావేశం నిర్వహించామని ఆగ్రహించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ లకు తెలియకుండా అన్యాయం జరిగిందని అన్నారు.అందరూ కలిసి పార్టీకి రాజీనామా చేస్తామని డిమాండ్ చేశారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

**ఆసిఫాబాద్,డిసెంబర్31( ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం దోడ్డిగూడ,చిచ్చుపల్లిలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు. మండల పశువైద్య అధికారి డా. శరణ్య ఆధ్వర్యంలో చేపట్టారు. సర్పంచ్ నాగోరావు,చిచ్చుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పద్మ ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ ఎంతగానో



ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.



## గ్రామ పంచాయితీ పనితీరు పై తనిఖీ

**జైపూర్: డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయితీ పనితీరుపై బుధవారం అధికారి తనిఖీలు చేపట్టారు,జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామ పంచాయతీని మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు యాప్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పనితీరుపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు.గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహించి, ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ సమయంలో ట్రాక్టర్లకు గన్ని సంచులు అమర్చి తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, కంపోస్టు షెడ్‌లో వర్మీ కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని సూచించారు.ఇంటి పన్ను వసూలును వేగవంతం చేసి ఈ నెలాఖరు వరకు 100 శాతం పూర్తి చేయాలని, అన్ని రకాల రిజిస్టర్లను క్రమంగా నిర్వహిస్తూ అప్డేట్ చేయాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ట్రేడ్ లైసెన్సులను వెంటనే రిన్యువల్ చేయాలని, అలాగే పెండింగ్ ఆర్ టి ఐ దరఖాస్తులకు ఆలస్యం లేకుండా సమాధానాలు సమర్పించాలని ఆదేశించారు.అన్ని గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ ఆడిట్ పేరాలను డ్రాప్ చేయించుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ ఉదయం విధులకు హాజరై ఉదయం 9 గంటలలోపు పి ఎస్ యాప్‌లో హాజరు,డి ఎస్ ఆర్ నమోదు చేయాలని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ పర్యటనలో పంచాయతీ కార్యదర్శి డి. పావని, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందించాలి

**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు వార్డు మెంబర్ లు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను అందించాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ కోరారు .వీరి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు , వార్డు మెంబర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు .పట్టణం లోని పద్మనాయక ఫంక్షన్ హాల్, కాలేజ్ రోడ్ లో మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి, లక్షెట్టిపేట్, హాజీపూర్ మండలాల్లో అలాగే బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ఉప సర్పంచులను, వార్డు మెంబర్లను శాలువాలతో సత్కరించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ , దేవాపూర్ అదాని సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షులు కొక్కిరాల సత్య పాల్ రావు లు శాలువాలతో ఘనగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో అనాథ, వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలి: ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ జిల్లా కమిటీ

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:** జిల్లా కేంద్రంలో అనాథలు, నిరాశ్రయ వ ృద్ధుల కోసం ప్రత్యేక ఆశ్రమాలు ఏర్పాటు చేయాలని ఎస్సీ%--%ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ నితిక పంత్‌లను కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఎస్సీ%--%ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు కలెక్టర్, ఎస్పీకి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో ఇటీవలి కాలంలో అనాథల సంఖ్యతో పాటు నిరాశ్రయులైన వ ృద్ధుల సంఖ్య కూడా పెరుగుతోందని, కొంతమంది పిల్లలు వ ృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం, ఇంటి నుంచి గెంటివేయడం వంటి సంఘటనలు ఎక్కువవుతున్నాయని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి ప్రభుత్వ పరంగా ఆశ్రయం, భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అంశంపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ నితిక పంత్‌లు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను సంప్రదించి ఈ సమస్యను ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సన్మానం**

అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ నితిక పంత్‌లను ఎస్సీ%--%ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్



అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గడిచిన 2025 సంవత్సరంలో అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు అభినందిస్తూ, 2026లో కూడా అదే ఉత్సాహంతో జిల్లా అభివ ృద్ధికి క ృషి చేయాలని, అలాగే జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవరావు, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, గోనవాన సేవాసమితి అధ్యక్షుడు శ్రీరాం అర్జున్ మాస్టర్, బంజారా సేవా సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్, స్వఛరేద సేవా సంస్థల ప్రతినిధులు వెంకటేష్, ఇగరపు గణేష్, రమబాయి మహిళా మండలి అధ్యక్షురాలు గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి 2025 రౌండ్-అప్. .!!!!

**సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ సంస్థలో 2025 లో ఎన్నో విజయాలు, ,అవార్డులు, రివార్డులు**

**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** నాటి ఖమ్మం జిల్లాలోని ఇల్లందు లో 1989 లో ప్రారంభం అయ్యి బెల్లంపల్లి ,కొత్తగూడెం,మందమర్రి ,రామక ృష్ణా?పూర్ ,రామగుండము ,శ్రీరాంపూర్ ,మణుగూరు ప్రాంతాల్లో కి విస్తరించింది . బొగ్గు ఉత్పత్తి ,ఉత్పాదకలో దాదాపు 137 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగి , ప్రతి ఏడాది ఉత్పత్తి లక్ష్యాన్ని పెంచుకుంటూ, బొగ్గు రవాణా ద్వారా ఎన్నో పరిశ్రమలకు దేశ వ్యాప్తంగా వెలుగులకు కారణం అవుతున్న సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ సంస్థ (ఎస్ సి సి ఎల్ ) యొక్క సింగరేణి 2025 రౌండప్ ను ఒకసారి పరిశీలిద్దాము . రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం - 2024 కింద సివిల్స్ 2024 (మొదటి సంవత్సరం) ఎంపికైన 20 మంది అభ్యర్థులకు జనవరి 5, 2025 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరో లక్ష చొప్పున ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. వీరిలో ఏడుగురు అభ్యర్థులు విజేతలుగా నిలవడమే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో టాపర్‌గా (11 వ ర్యాంక్) నిలిచిన అభ్యర్థి కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం విశేషం. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం (2025) కింద సివిల్స్- 2025 లో ఆగస్టు 11న ప్రిలిమ్స్ పాసైన 202 మందికి లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహక చెక్కులను అందజేయడం జరిగింది. వీరిలో 50 మంది ఇంటర్వ్యూలకు ఎంపిక కావడం విశేషం వీరికి కూడా మరో లక్ష చొప్పున 4, డిసెంబర్ ,2025 ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. జనవరి 6, 2025 న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు "చెమట చుక్కలకు తరీఫు" అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా సింగరేణి కార్మికుల పిల్లలు , పరిసర ప్రాంత యువతకు జాతీయ, అంతర్జాతీయ విద్యా, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తారు. సింగరేణి సంస్థ



తొలిసారిగా ఒక ప్రముఖ కన్సల్టెన్సీ భాగస్వామ్యంతో, కార్మిక కుటుంబాలకు సమగ్ర విద్య మరియు కెరీర్ విషయాల్లో మార్గనిర్దేశం చేయనుంది. ౹ సింగరేణి ఆధ్వర్యంలో కీలక ఖనిజాల రంగంలో తొలి అడుగుగా క్రిటికల్ మినరల్స్ అన్వేషణ, పరిశోధన, ఉత్పత్తిలో సహకారం కోసం ఒడిశాలోని భువనేశ్వర్ లో ఉన్న సీఎస్ఐఆర్-ఐఎంఎంటీతో ఒప్పందం, హైదరాబాద్ లోని ఎన్ ఎఫ్ టి డి సి, ఐఐటీ లతో , నాగ్‌పూర్ లోని జేఎన్ఏఆర్‌డీడీసీలతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. సింగరేణిలో పని చేసే కాంట్రాక్ట్ కార్మికులకు 40 లక్షల ఉచిత ప్రమాద బీమా పథకం అమలు (పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారితో ఒప్పందం) ౹ సింగరేణి 2 %ఞ% 600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం ఆవరణలో కొత్త 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి భెల్ తో ఒప్పందం (40 నెలలలో పూర్తి చేయాలని ఆదేశం). ౹ సింగరేణి కీలక ఖనిజాల రంగంలోనూ ప్రవేశించడమే లక్ష్యంగా విదేశాల్లోనూ ఉన్న అవకాశాలపై పరస్పర సహకారంలో భాగంగా ఆస్ట్రేలియాలోని క్వీన్స్ లాండ్ రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి శ్రీమతి రోస్ బేట్స్ తో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమావేశమయ్యారు. సింగరేణిని అంతర్జాతీయంగా విస్తరించాలన్న ప్రభుత్వ ఆకాంక్షలకు ఇది తొలి అడుగుగా నిలిచింది.



# సర్పంచ్ అయ్యామా కాదు పనులు చేస్తున్నామా లేదా: కృష్ణజీ

- అప్పుడే మొదలెట్టిన అభివృద్ధి పనులు
- చెడిపోయిన బోర్వెల్ కు మరమ్మత్తు పనులు
- గ్రామాభివృద్ధే తన ధ్యేయం అంటున్న నూతన సర్పంచ్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని బంబార గ్రామ పంచాయతీ సమస్యలపై నూతన సర్పంచ్ బెండరే కృష్ణాజి దూసుకుపోతున్నారు. ఉప సర్పంచ్ జాడే సంతోష్ తో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారు. అభివృద్ధికి పెద్ద పీట వేసేలా దృష్టి సారించారని గ్రామ ప్రజల నమ్మకంతో ఉన్నామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామంలో కొత్త కాలనీలో చెడిపోయిన బోర్వెల్ను బుధవారం మరమ్మత్తు పనులు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృధికి, గ్రామ సమస్యల పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పంచాయతీలో ప్రజలకు ఏ సమస్యలను వచ్చిన పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రధానంగా నీటి సమస్య తలెత్తకుండా చెడిపోయిన బోర్ వెల్ను మరమ్మత్తు పనులు చేయించామని పేర్కొన్నారు. వీరితో పాటు గ్రామపంచాయితీ సెక్రెటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి వచ్చినవారికే పదవులా?

**పార్టీ కోసం కృషిచేసిన కార్యకర్తలకు పదవులు ఇవ్వాలి: నారాయణ డిమాండ్**

**మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకంపై సీరియస్ అసంతృప్తి**

**సీనియర్ నాయకులు పక్కన పెట్టడం వల్ల పార్టీకి నష్టం: హెచ్చరిక**

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:** వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్ నియామకాల విషయంలో అవకతవకలు జరిగాయని మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ నేత ృత్వంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నారాయణ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలకు పదవులు ఇవ్వకపోవడం, గతంలో బీఆర్ఎస్ పార్టీలో పనిచేసిన వ్యక్తులకు కీలక పదవులు కట్టబెట్టడం తీవ్ర అన్యాయం అని పేర్కొన్నారు. అర్హతలేని వ్యక్తులకు పదవులు ఇవ్వడంలో ఉన్న కారణాలను పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని రద్దు చేసి, మళ్లీ నియామకాలు చేపట్టాలి అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కోసం క ృషి చేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలను పక్కన పెట్టడం వల్ల పార్టీకి ఘోర నష్టం వచ్చే అవకాశముందని హెచ్చరించారు. ఇక, నూతనంగా కాంగ్రెస్‌లో చేరిన సర్పంచులకు సరైన గౌరవం, శిక్షణ ఇవ్వకపోవడంపై అసంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి కొనసాగితే, సీనియర్ నాయకులు రాజీనామా చేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.



## సింగరేణి లో పదవి విరమణ చేసినవారికి కుటుంబ సభ్యులు ఆసరాగా ఉండాలి

▭ ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు



**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** ఎంతో కష్టం తో సుదీర్ఘ కాలం మనతో పనిచేసి పదవి విరమణ చేసిన సింగరేణి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులందరు వారి మిగిలిన జీవిత కాలం ఆసరాగా ఉండాలని ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు సూచించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ ఆర్ పి – 3 గనిలో పని చేసి పదవి విరమణ పొందిన ఉద్యోగుల దంపతులను బుధవారం ఐఎన్‌టీయూసీ ఈ గని పిట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ గనిలో సుదీర్ఘకాలం పాటు కలిసి పనిచేసి బుధవారం పదవి విరమణ పొందుతున్న వడాలి శ్రీనివాస మూర్తి ( ఎలక్ట్రీషియన్ ), అల్లాడి రాజయ్య (ట్రామర్ ) ఉద్యోగ దంపతులకు ఈ గని ఆవరణలో జరిగిన సన్మాన కార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు , ఈ గని యూనియన్ పిట్ సెక్రెటరీ రిక్కల గోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో ఏరియా సెక్రెటరీలు మనోజ్, దుండే వీరమల్లు, బత్తుల సుధాకర్,వనదీప్,మహేష్,వెంకట్రాజం, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ లు వేణు గోపాల్,నరసింహా రెడ్డి,శ్రీనివాస్ రావు,షిఫ్ట్ సెక్రటరీ లు పులి రాజయ్య,కరుణాకర్, మల్లేష్,సాంబయ్య, అశోక్,చిరంజీవి, రాజేందర్, సదానందం, ప్రవీణ్,రాపల్లి కుమార్,బుద్ధర్తి శ్రీనివాస్,క్రాంతి కుమార్, వంగ రవీందర్, మహేందర్, రాం శంకర్, అరీఫ్,కుమార్,తిరుపతి ,నాగేష్, సాయి చందు,సాయి కిరణ్,శ్రీనివాస్,శ్రీధర్ పిట్ కమిటీ నాయకులు , ఏరియా నాయకులు, గని ఉద్యోగులు మరియు మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సకాలంలో పనులు పూర్తి అవ్వక రైతులకు తీవ్ర నష్టం

▭ రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**లక్షెట్టిపేట్ , 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సకాలంలో పనులు పూర్తి అవ్వక రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్నదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. యాసంగి సీజన్ ప్రారంభం అయ్యి రైతులు నార్లు వేసుకున్న ఇప్పటికీ గూడెం ఎత్తిపోతల నుంచి మంచిర్యాల నియోజకవర్గ రైతులకు సాగు నీరు విడుదల చేయకపోవడంతో దండేపల్లి మండలం గూడెం లిఫ్ట్ ను బీజేపీ నాయకులతో కలిసి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి బుధవారం సందర్శించారు . సంబధిత అధికారులతో నీటి విడుదల జాప్యం పై అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మోటార్ల ప్యానెల్ పనులు పూర్తి కాకపోవడంతో రైతులకు సాగు నీరు విడుదల చేయాలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఎలక్ట్రిక్ ప్యానెల్ పనులు ప్రారంభం అయ్యి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ పనులు పూర్తి కాకపోవడంతో రైతులకు సాగు నీరు అందించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో రైతులకు సాగు నీరు అందించక మోసం చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గత రెండు సంవత్సరాలుగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి జనవరి 5 లోగా పనులు పూర్తి చేసి దండేపల్లి, లక్షట్టిపేట, హాజీపూర్ మండలాల రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని అయన డిమాండ్ చేశారు . సరైన సమయంలో సాగు నీరు విడుదల చేయని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామన్నారు.

## సింగరేణి లోని బొగ్గు గని కార్మికులకు గణనీయమైన టెర్మినల్ బెనిఫిట్స్ సాధించడం జరిగింది

▭ ఏఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య

▭ రిటైర్ అయిన ఉద్యోగులను ఘనంగా సన్మానించిన ఎస్ఆర్పి3 ఉద్యోగులు



**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** సింగరేణి లో పదవి విరమణ చేస్తున్న కార్మికులకు వారి భవిష్యత్తు కోసం కార్మిక నాయకులు, యాజమాన్యం, ప్రభుత్వం కలిసి బొగ్గు గని కార్మికులకు గణనీయమైన టెర్మినల్ బెనిఫిట్స్ సాధించడం జరిగిందని గుర్తింపు సంఘం ఏఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య అన్నారు .ఎస్ ఆర్ పి గనిలో బుధవారం పదవి విరమణ పొదుతున్న కార్మికులు వడాలి శ్రీనివాస్, ఎలక్ట్రిషన్ లాగే అల్లాడి రాజయ్య, ట్రామర్ అనే ఉద్యోగులు గని వద్ద పదవి విరమణ చేస్తున్న ఈ సందర్భాన్ని పునస్కరించుకొని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి నాయకత్వన రిటైర్ అయిన ఉద్యోగులను ఘనంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య మాట్లాడుతూ , వీరి చివరి అంకంలో రిటైర్ అయిన ఉద్యోగులకు లక్షలాది రూపాయల సీఎం పిఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్ అలాగే సిపిఆర్ఎంఎస్ కార్డు ద్వారా వైద్య సౌకర్యం కలిగి ఉండటం ఆనందదాయకమని , ఈ అవకాశాలను సద్వినియోగపరచుకొని ఆనందంగా చివరి వరకు జీవితం కొనసాగించాలని నాయకులు కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య తో పాటు పిట్ కార్యదర్శి మురళి చౌదరి, పిట్ ఉపాధ్యక్షులు తౌటం మల్లేష్, షిఫ్ట్ సెక్రటరీలు బట్టారి శ్రీకాంత్,రాచర్ల రవీందర్, రామ్ టైంకి సుధాకర్, ప్రభాకర్, ఈర్ల పోశం, శ్రీనివాస్, టెండల్, రాజ్ కుమార్, సాయి కిరణ్, కారుకూరి నగేష్, కాసవేణి సూర్య కిరణ్, నామని సురేష్, సాయికుమార్, రణదీప్, వై సంపత్ కుమార్, రమేష్, లింగమూర్తి, గడప రవికుమార్, భోగి గోపి,అజీజ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, పాల్గొన్నారు.



## గ్రామాలకు పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం

**వాంకిడి,డిసెంబర్ 31( ప్రజా జ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలోని డోడ్డీగూడ,చిచ్చుపల్లి గ్రామపంచాయతీ,గ్రామాలకు పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య మేడం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా డోడ్డీగూడ గ్రామపంచాయితి సర్పంచ్ మాడవి నాగోరావు,చిచ్చుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కోర్వేత పద్మ, రెండు గ్రామాలకు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ ఎంతగానో ఉపయోగపడుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, పాల్గొని పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే గ్రామస్తులు, మహండోరే అన్నారావ్, గుర్నులే జంగు,వాసకే సోనీరావు,వాడై బాబాజీ,సెండే శంకర్,గుర్నులే అన్నారావు,చించపల్లి గ్రాస్తులు మాజీ ఉప సర్పంచ్ కోర్వేత జంగు,దేవురావు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు.

## అంకుసాపూర్ గ్రామపంచాయతీ లో చీరల పంపిణీ కార్యక్రమం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న ఇందిరా చీరల పంపిణీ కార్యక్రమం బుధవారం అంకుసాపూర్ గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ టెకం గంగారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, గ్రామంలోని మహిళలకు చీరలను అందించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు, వాటి లాభాలు గురించి అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. చీరలు అందించడం ద్వారా మహిళలు ప్రభుత్వ పథకాల ఉపయోగాలను గమనించి, అవగాహన పెంచుకునే అవకాశం పొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టెకం గంగారం, దుర్గం లక్ష్మి ఉపసర్పంచ్, జై హనుమాన్ వివో ఓబీలు, దుర్గం కౌసల్య, రేగుంట యశోద, వార్డ్ సభ్యులు కుడుమేత విమలబాయ్, అలాగే సంఘ సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొని ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గారు, ఉపసర్పంచ్ గారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న చీరలు ఆర్థికంగా బలహీన వర్గాల మహిళలకు ప్రత్యేకంగా ఇవ్వడం వల్ల వారి సామాజిక గుర్తింపు పెరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళకు చీరలు అందించడం ద్వారా గ్రామ స్థాయిలో సంత ృప్తి పెరుగుతుంది అని పేర్కొన్నారు. కార్యక్రమం ద్వారా గ్రామంలోని మహిళలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ఆరోగ్యం, విద్య, ఆర్థిక సంక్షేమం వంటి అంశాలపై అవగాహన పొందడం సాధ్యమయ్యింది. దీంతో, మహిళలు ప్రభుత్వ పథకాల ప్రక్రియలో చురుకైన పౌరులుగా మారడం సులభమైంది. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికులను ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం మాత్రమే కాక, గ్రామ సామాజిక అభివ ృద్ధికి కూడా మద్దతుగా నిలిచింది.వారు పేర్కొన్నారు



# పదేళ్ల కష్టపడ్డ నేతలకు న్యాయం లేదు: కొత్త కార్యకర్తలకు ప్రాధాన్యత



**ఆసిఫాబాద్, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:** జిల్లా కాంగ్రెస్ పార్టీ లో ఈ మధ్య కాలంలో పదవుల కేటాయింపు విధానం వాగ్దానాల పట్ల అసంత ృప్తి స ృష్టించింది. పదేళ్ల కష్టకాలంలో పార్టీ కార్యకర్తలను సమన్వయపరిచి పార్టీని నిలబెట్టిన నాయకులు సరైన గుర్తింపు పొందకుండా, కొత్తగా చేరిన కొంతమంది కార్యకర్తలకు ప్రాధాన్యత ఇచ్చి పదవులు కేటాయించడం బాధ్యతాయుత కార్యకర్తలలో ఆందోళన కలిగిస్తోంది. పదేళ్లుగా క ృషి చేసిన నాయకులు ఈ విధానం కారణంగా నిరాశ చెందుతూ, "సరైన న్యాయం జరగకపోతే మరింత అన్యాయం జరుగుతుంది" అని ఆరోపిస్తున్నారు. వర్గాలు, పార్టీ పటేళ్లు, కార్యకర్తలు ఈ సమస్యను అధిష్టానం ద ృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు. పార్టీ లో కొత్త సభ్యుల ప్రాధాన్యత, మునుపు నాయకుల క ృషికి గుర్తింపు ఇవ్వకపోవడం, పార్టీ అంతర్గత సమన్వ యంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు అధికారులు గుర్తించారు. జిల్లాలోని వ ర్తాలు, నాయకులు, కార్యకర్తల మధ్య ఈ సమస్యపై చర్చలు ప్రారంభమయ్యాయి. వార్తా వర్గాల ప్రకారం, బాధిత కార్యకర్తల అసంత ృప్తి అధిష్టానం ద ృష్టికి చేరిన సందర్భంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని పార్టీ వర్గాలు సూచిస్తున్నాయి. కార్యకర్తల నుండి పార్టీ ఆందోళనలను త్వరగా పరిష్కరించాలని గట్టిగానే డిమాండ్ వినిపిస్తోంది.

# గోయాగౌవ్ గ్రామపంచాయతీ లో చీరల పంపిణీ కార్యక్రమం



**కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:** కెరమేరి మండల్ కేంద్రంలోతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరా చీరల పంపిణీ కార్యక్రమము గోయాగౌవ్ గ్రామపంచాయతీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఆత్రం ఆనందరావు ఉప సర్పంచ్ మొహర్లే రాందాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, గ్రామంలోని మహిళలకు చీరలను అందించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు, వాటి లాభాలు గురించి అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. చీరలు అందించడం ద్వారా మహిళలు ప్రభుత్వ పథకాల ఉపయోగాలను గమనించి, అవగాహన పెంచుకునే అవకాశం పొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు అదే దిలీప్ అలాగే సంఘ సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొని ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గారు, ఉపసర్పంచ్ గారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న చీరలు ఆర్థికంగా బలహీన వర్గాల మహిళలకు ప్రత్యేకంగా ఇవ్వడం వల్ల వారి సామాజిక గుర్తింపు పెరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళకు చీరలు అందించడం ద్వారా గ్రామ స్థాయిలో సంత ృప్తి పెరుగుతుంది అని పేర్కొన్నారు. కార్యక్రమం ద్వారా గ్రామంలోని మహిళలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ఆరోగ్యం, విద్య, ఆర్థిక సంక్షేమం వంటి అంశాలపై అవగాహన పొందడం సాధ్యమయ్యింది. దీంతో, మహిళలు ప్రభుత్వ పథకాల ప్రక్రియలో చురుకైన పౌరులుగా మారడం సులభమైంది. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికులను ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం మాత్రమే కాక, గ్రామ సామాజిక అభివ ృద్ధికి కూడా మద్దతుగా నిలిచింది. వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమం లోను వివో, సుజాత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఓసీపీ-5 ప్రాజెక్టు బ్లాస్టింగ్ లతో ప్రజలుకు ఇబ్బందులు బ్లాస్టింగ్ లను నివారించాలని



**స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ఆధ్వర్యంలో.. ఓసిపి ఫైవ్ బ్లాస్టింగ్లను నివారించాలని ఆర్ జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ను టిఆర్ఎస్ (డీ) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గోదావరిఖని ఓసీపీ- 5 ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించబడిన డివిజన్లు 10, 11, 12, 13, 30, 33 డివిజన్లను ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు సింగరేణి యాజమాన్యం సరైన మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. దీంతో ఈ బ్లాస్టింగ్ల వల్ల ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. నిత్యం ఈ బ్లాస్టింగ్ ల వల్ల ప్రజల నివాస గ ృహాలు పగుళ్ల ఏర్పడి ఇండ్లు కూలుతాయేమోనని భయ భ్రాంతులకు గురవుతున్నారని. అలాగే బ్లాస్టింగ్లతో అదేవిధంగా లారీల ఓవర్ లోడ్ వల్ల, లారీలపై పరదా వేయకుండా నిత్యం వెళ్లడం వల్ల దుమ్ము, దూళి ఇండ్లల్లోకి చేరి ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటూ ఊపిరి తిత్తులు, గుండె వ్యాధుల రోగాల భారిన పడుతూ తీవ్ర అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుంది. ముఖ్యంగా దుమ్ము, దూళి, పొగ, కాలుష్యం వల్ల చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు సైనటిస్, దగ్గులతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్లో రామగుండం నియోజకవర్గ ప్రాంత ప్రజలకు క్యాన్సర్లు వచ్చే ప్రమాదం పొంచి ఉందని అన్నారు.అందు వల్ల సింగరేణి యాజమాన్యం ప్రభావిత ఏరియాల్లో ఉచితంగా మెడికల్ క్యాంపులను నిర్వహించాలని డిమాండ్ చేశారు అదే విధంగా సింగరేణి యాజమాన్యం ఈ ప్రాంతంలోని ఖాళీ స్థలాల్లో ఆక్సిజన్ విడుదల చేసే చెట్లను పెంచాలని, నిరుద్యో గులకు ఇచ్చిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం దురద ృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత యువకులకు వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాగే సింగరేణి యాజమాన్యం ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు, వీధి లైట్లు, మంచినీటి సౌకర్యం లాంటి వసతులు తక్షణమే కల్పించాలని జనరల్ మేనేజర్ ను కోరారు. తక్షణమే స్పందించిన మేనేజర్ డిమాండ్లను సకాలంలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు.





# న్యాయం కోసం: భూ బాధితురాలు

**ఆసిఫాబాద్, డిసెంబర్31 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామంలోని 0.5 సెంట్ల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జా చేసి విక్రయిస్తున్నారని భూ బాధితురాలు లక్ష్మి ఆరోపించింది. ఈ సందర్భంగా బాధిత మహిళా లక్ష్మీ మాట్లాడుతూ.. కిష్టాపూర్ గ్రామంలో సర్వే నంబర్ 221 లో సునార్ కార్ గంగయ్యకు 0.5 సెంట్ల ప్రభుత్వ భూమిని 1998లో గవర్నమెంట్ ఇల్లు కట్టుకోవడానికి స్థలం ఇవ్వడం జరిగిందని తెలిపారు. గంగయ్య క ృషా?పూర్ లో ఉండడం లేదన్నారు. ఆ స్థలాన్ని వదిలేసి ఎటో వెళ్లిపోయారన్నారు. ఆ భూమి సోమశేఖర్ కబ్జా చేసి అందులో టేకు చెట్టు నాటి కబ్జ చేసుకోవడం జరిగిందని ఆరోపించారు. ఆ భూమి పక్కన తను అయిన లక్ష్మి స్థలం కూడా ఉందన్నారు. బెదిరించి, జామ చెట్టు నరికి స్థలాన్ని ఆక్రమించి సిమెంటు స్తంభాలను ఏర్పాటు చేశారని వాపోయారు. గ్రీవెన్లో ఆసిఫాబాద్ కలెక్టర్ కి పిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ, నా భూమిని కాపాడాలని వేడుకున్నారు.ద

# కన్నెపల్లి గ్రామంలో నర్సరీ పనుల ప్రారంభం.

**గ్రామ సర్పంచ్ మోర్లే పార్వతి.....**



**చింతల మానేపల్లి :డిసెంబర్ 31,(ప్రజాజ్యోతి). ప్రతినిధి :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని కన్నెపల్లి గ్రామంలో గల నర్సరీ పనులను ఈరోజు కన్నెపల్లి గ్రామ సర్పంచ్ మోర్లె పార్వతి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ అభివ ృద్ధికి నర్సరీ పనులు ఎంతో ఉపయోగపడతాయని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వాడు సభ్యులు, గ్రామ సెక్రెటరీ, టి.ఏ, ఎఫ్.ఏ, గ్రామ పెద్దలు, కార్మికులు, గ్రామ ప్రజలు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ సెక్రెటరీ, టి.ఏ, ఎఫ్.ఏ, గ్రామ పెద్దలు, కార్మికులు,గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఒక ప్రకటనలో పేరొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

**తాండూర్ డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** తాండూర్ మండలంలోని రేచిని జెడ్ పి ఎస్ ఎస్ లో పనిచేసి బుధవారం ఉద్యోగ విరమణ పొందిన పొదాల నాగమణి అనే ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్య యురాలికి పాఠశాల ఆవరణలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థుల సాంస్క ృతిక, సాంప్రదాయ న ృత్యాలు అందరిని అలరించాయి. సర్పంచ్ పోతురాజుల రాంబాయి, రేచిని, తాండూర్ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపా ధ్యాయులు ప్రదీప్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు నాగమణి శేష జీవితాన్ని ఆనందమయంగా, సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు దూరంగా ఉండాలి: జిల్లా ఎస్పీ నితికా పంత్



**ఆసిఫాబాద్, డిసెంబర్31 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, అప్రమత్తత లేకుండా ప్రవర్తించి విషాదాలకు దారి తీయకూడదని జిల్లా ఎస్పీ నితికా పంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 31 సాయంత్రం నుండి జనవరి 01 ఉదయం వరకు జిల్లావ్యాప్తంగా వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్‌లు నిరంతరంగా నిర్వహించబడతాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది రేపు ఉదయం వరకు విధుల్లో అప్రమత్తంగా ఉంటారని, ప్రజల భద్రత మరియు రక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. అనవసరమైన ప్రమాదాలకు గురికావద్దని, బాధ్యతా యుతంగా ప్రవర్తించాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున, ముందస్తు పోలీస్ అనుమతి లేకుండా డీజే సౌండ్స్,బహిరంగ సమావేశాలు, మీటింగ్స్,భారీ వేడుకలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన కార్యక్రమాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బెజ్జూర్,చింతలమానేపల్లి, కౌటాల, సిర్పూర్, మండల కేంద్రాలలో

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేత......**

**సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.....**



**చింతలమానేపల్లి :డిసెంబర్ 31,(ప్రజాజ్యోతి). ప్రతినిది:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని పలు మండల కేంద్రాల లో రైతు వేదికలలో బెజ్జూర్ 66,,గిరిజన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు, చింతలమానేపల్లిలో, 63,, కౌటాలలో 38,, సిర్పూర్ లో 19మందికి మంజూరు పత్రాలను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబుపంపిణి చేశారు అనంతరం వారు మాట్లాడుతూ లబ్దిదారులు అందరూ వెంటనే ఇళ్ల పనులు మొదలుపెట్టాలని,లేని పక్షంలో వారి మంజూరు పత్రాలు రద్దుచేసి,వేరే వారికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. కేవలం గిరిజనుల కోసమే తాను ముఖ్యమంత్రి తో మాట్లాడి 500 అదనపు ఇండ్లు మంజూరు చేయించానని, గిరిజనులు శాశ్వత నీడ పొందేందుకు సహకరిస్తున్నామని తెలియజేశారు. అలాగే మండలలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం క ృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ,ఇండ్ల లబ్దిదారులు, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి మాజీ ఉద్యోగులు మెడికల్ కార్డు రెన్యువల్ కోసం తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

**సింగరేణి జిఎం (పర్సనల్ ) వెలేఫేర్ అండ్ సిఎస్ఆర్. జీవి కిరణ్ కుమార్**



**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** సింగరేణి మాజీ ఉద్యోగులు తమ మెడికల్ కార్డు రెన్యువల్ కోసం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలని సింగరేణి జిఎం (పర్సనల్ ) వెలేఫేర్ అండ్ సిఎస్ ఆర్. జీవి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సూచించారు. సింగరేణి సంస్థలో పనిచేసే పదవి విరమణ పొంది పెన్షన్ పొందుతున్న, సిపిఆర్ఎంఎస్ స్కీం ద్వారా మెడికల్ కార్డు పొందిన ప్రతి విశ్రాంత ఉద్యోగి 2026 సంవత్సరానికి గాను, సీఎం పిఎఫ్ పెన్షన్ నెలలు ఎలా పొందేందుకు, అదేవిధంగా సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డు రెన్యువల్ కోసం తప్పనిసరిగా డిజిటల్ లైవ్ సర్టిఫికెట్లను సమర్పించాలని అన్నారు. ప్రతి ఏడాదిలాగా ఈ ఏడాది కూడా నవంబర్ నెలలో డిజిటల్ లైవ్ సర్టిఫికెట్లు సమర్పించాలని కానీ నేటి వరకు చాలామంది మాజీ ఉద్యోగులు వాటిని సమర్పించలేదన్నారు. సింగరేణి వ్యాప్తంగా సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు మొత్తం 43 వేల 358 కార్డుదారులకు, 81 వేల 595 లబ్ధిదారులకు ( అనగా ఉద్యోగి భాగస్వామి కలిపి) గాను ఇప్పటివరకు 66 వేల 902 మంది మాజీ విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించారని, మిగిలిన 14 వేల 693 మంది లబ్ధిదారులు తప్పనిసరిగా వారి లైవ్ సర్టిఫికెట్లను సమర్పించాలన్నారు. లేకుంటే వైద్య సేవలకు ఆటంకం కలుగుతుందన్నారు. ఇక సీఎంపిఎఫ్ ద్వారా నెలవారి పెన్షన్ పొందుతున్న వారు దాని కోసం మొత్తం 88 వేల 100 మంది పెన్షన్ దారులు ఉండగా, 72 వేల 212 మంది పెన్షన్ దారులు తమ పెన్షన్ లైవ్ సర్టిఫికెట్లు సమర్పించారని తెలిపారు. గోదావరిఖని సీఎం పిఎఫ్ రీజియన్ పరిధిలో ఇంకా 15 వేల 888 మంది పెన్షన్ దారులు, కొత్తగూడెం సీఎం పిఎఫ్ రీజియన్ లో 9 వేల 800 లకు గాను 6 వేల 8 మంది మాజీ ఉద్యోగులైన పెన్షన్ దారులు తమ లైఫ్ సర్టిఫికెట్ను సమర్పించాలన్నారు. ఇప్పటివరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించని సింగరేణి మాజీ ఉద్యోగులు తమ మొబైల్ ఫోన్లోని ఆండ్రాయిడ్ అప్లికేషన్ల ద్వారా గాని , స్వయంగా కాని సీఎంపిఎఫ్ అలాగే సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ను సమర్పించాలని తెలిపారు . లేదా మీకు దగ్గరలోని మీ-సేవ కేంద్రాల వద్దకు వెళ్లి ఆన్లైన్ సేవల ద్వారా కూడా సమర్పించవచ్చని జిఎం (పర్సనల్) వివరించారు.



# జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా మరుగుదొడ్లను ప్రారంభం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను (టాయిలెట్లు %౮% బాత్ రూమ్స్) బుధవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే గారు మరియు ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, స్థానిక డి ఆర్డీఓ లోకేశ్వర్, ఇతర ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రజలను పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి మరుగుదొడ్లను సద్వినియోగం చేయాలని, పరిశుభ్రత పాటించాలని హితవుచేసారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ, "ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యం. దీని ద్వారా పట్టణంలో శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ మరియు సౌకర్యాలు మెరుగ్గా అందుబాటులోకి వస్తాయి," అని తెలిపారు.

# బెజ్జూర్,చింతలమానేపల్లి, కౌటాల, సిర్పూర్, మండల కేంద్రాలలో......

**ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేత......**

**సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.....**

**చింతలమానేపల్లి :డిసెంబర్ 31,(ప్రజాజ్యోతి). ప్రతినిది:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని పలు మండల కేంద్రాల లో రైతు వేదికలలో బెజ్జూర్ 66,,గిరిజన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు, చింతలమానేపల్లిలో, 63,, కౌటాలలో 38,, సిర్పూర్ లో 19మందికి మంజూరు పత్రాలను సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబుపంపిణి చేశారు అనంతరం వారు మాట్లాడుతూ లబ్దిదారులు అందరూ వెంటనే ఇళ్ల పనులు మొదలుపెట్టాలని,లేని పక్షంలో వారి మంజూరు పత్రాలు రద్దుచేసి,వేరే వారికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. కేవలం గిరిజనుల కోసమే తాను ముఖ్యమంత్రి తో మాట్లాడి 500 అదనపు ఇండ్లు మంజూరు చేయించానని, గిరిజనులు శాశ్వత నీడ పొందేందుకు సహకరిస్తున్నామని తెలియజేశారు. అలాగే మండలలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం క ృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,ఇండ్ల లబ్దిదారులు, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పల్లెల్లో మళ్లీ మొదలైన రాజకీయ వేడి.

**చింతలమానేపల్లి:డిసెంబర్ 31,(ప్రజాజ్యోతి). ప్రతినిధి:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసి కొత్త పాలకవర్గాలు కొలువుదీరిన వేళ, పల్లెల్లో ఇప్పుడు 'కో-ఆప్షన్' సభ్యుల ఎంపిక చర్చనీయాంశంగా మారింది. పంచాయతీ పాలనలో భాగస్వామ్యం వహించే ముగ్గురు కో - ఆప్షన్ సభ్యుల ఎంపికపై అందరి కన్ను పడింది. ?వార్డు సభ్యులతో సమానమైన ప్రోటోకాల్, గౌరవం ఉండటంతో ఈ పదవుల కోసం స్థానిక నాయకుల వద్ద భారీగా పైరవీలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై ప్రత్యేక కథనం.. ?పల్లె పాలనలో కీలక ఘట్టమైన పంచాయతీ ఎన్నికల కోలాహలం ముగిసింది. సర్పంచులు, ఉప సర్పంచులు తమ బాధ్యతలను స్వీకరించి అభివృద్ధి బాట పట్టారు. అయితే ఇప్పుడు గ్రామాల్లో రెండో విడత రాజకీయ వేడి మొదలైంది. అదే 'కో-ఆప్షన్' సభ్యుల నియామకం. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో ముగ్గురు సభ్యులను కో-ఆప్షన్ పద్ధతిలో ఎంపిక చేయాల్సి ఉండటంతో ఆ పదవుల కోసం ఆశావహులు రంగంలోకి దిగారు.

**హోదా ఉంది.. కానీ ఓటు హక్కు లేదు**

?కో-ఆప్షన్ సభ్యులకు గ్రామ సభల్లో, పంచాయతీ సమావేశాల్లో ప్రత్యేక స్థానం ఉంటుంది. వార్డు సభ్యులతో సమానంగా వీరికి అధికారాలు, ప్రోటోకాల్ ఉంటుంది. గ్రామ అభివృద్ధికి సంబంధించి వీరు ఇచ్చే సలహాలు, సూచనలకు ప్రాధాన్యత ఉంటుంది. అయితే ఒక ముఖ్యమైన నిబంధన ఏమిటంటే.. వీరు సమావేశాలకు హాజరై చర్చల్లో పాల్గొనవచ్చు కానీ, ఏదైనా అంశంపై తీర్మానం చేసేటప్పుడు ఓటు వేసే హక్కు వీరికి ఉండదు. కేవలం సలహాదారులుగా మాత్రమే వీరి పాత్ర పరిమితం.?సాధారణంగా మున్సిపాలిటీలు, మండల పరిషత్‌లలో మైనారిటీలకు కో-ఆప్షన్ పదవులు దక్కుతాయి.ఐకానీ గ్రామ పంచాయతీల్లో నిబంధనలు భిన్నంగా ఉన్నాయి. ఆ ముగ్గురు సభ్యులు ఈ క్రింది వర్గాల నుంచి ఉండాలి. గ్రామ సమాఖ్య అధ్యక్షురాలిని ఎంపిక చేయాలి. మహిళా సంఘాల బలోపేతం కోసం, మహిళా సాధికారత ప్రతినిధిగా ఆమెకు ఒక స్థానం దక్కుతుంది. ప్రభుత్వ కార్యకలాపాలు, జీవోలు, పాలనా పరమైన అంశాలపై పట్టు ఉన్న ఒక విశ్రాంత ఉద్యోగిని సభ్యుడిగా ఎంపిక చేయాలి. దీనివల్ల పంచాయతీ నిర?యాల్లో చట్టపరమైన ఇబ్బందులు లేకుండా చూసే అవకాశం ఉంటుంది. గ్రామాభివృద్ధి కోసం గ్రామ పంచాయితీ కి భూమిని దానం చేసిన వారు, భారీగా విరాళాలు ఇచ్చిన దాతలు లేదా గ్రామ అభివృద్ధికి తోడ్పడే ఎన్ఆర్ఐలకు ఈ మూడవ స్థానాన్ని కేటాయించాలి.

**పైరవీల్లో ఆశావహులు..**

ఈ పదవుల ఎంపికలో స్థానిక సర్పంచ్ , ఎమ్మెల్యేల నిర?యం కీలకం కావడంతో ఆశావహులు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తున్నారు. ? వార్డు సభ్యులుగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన వారు. ఎన్నికల్లో సర్పంచ్ విజయం కోసం ఆర్థికంగా, అంగబలంతో సహకరించిన అనుచరులు, ?పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలు, ?వీరంతా తమకు ఎలాగైనా ఈ గౌరవప్రదమైన పదవిని కట్టబెట్టాలని నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. గ్రామాల్లో ఇప్పటికే ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై రచ్చబండల వద్ద జోరుగా బెట్టింగ్‌లు, చర్చలు సాగుతున్నాయి.

**త్వరలో అధికారిక ఉత్తర్వులు?**

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరలోనే ఈ నియామక ప్రక్రియ పూర్తి కానుంది. పంచాయతీ నిధులను వినియోగించడం, అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడంలో ఈ ముగ్గురు సభ్యుల పాత్ర కీలకం కానుంది. ఎంపికైన వారు గ్రామాభివృద్ధికి తోడ్పడతారా లేక కేవలం రాజకీయ పునరావాసంగా ఈ పదవులు మిగిలిపోతాయా అనేది వేచి చూడాలి...

# మంచిర్యాల జిల్లా ప్రస్తుత ఉన్న కార్యవర్గాన్ని రద్దు




**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి ):** ప్రస్తుతం కొనసాగుతున్న మంచిర్యాల జిల్లా రద్దు చేస్తున్నట్లు మంచిర్యాల జిల్లా డి సీసీ నూతన అధ్యక్షుడు పెండింటి రఘునాథరెడ్డి సంచల నిర?యాన్ని ప్రకటించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశం సందరరేగా ఐఈ సందర్భంగా అయన ప్రెస్ మీట్ లో మాట్లాడారు. ప్రస్తుతం వున్న జిల్లా కార్యవర్గ కమిటీ ని రద్దు చేస్తున్నామని, నూతన కార్యవర్గ కమిటీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నా మని త్వరలోనే జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వం లో తెలంగాణ లో ప్రతిఒక్క జిల్లా కాంగ్రెస్ కమిటీ బలోపేతానికి అధికారికంగా అర్హతలున్న నాయకులను జిల్లా లోని కార్యవర్గం లోకి తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ఇకపై పదవులు పొందిన ప్రతి ఒక్క జిల్లా నాయకులకు బాధ్యతలు అప్పగిస్తామని, వారు వారి బాధ్యతల పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తారన్నారు. 2029 పార్లమెంటు ఎలక్షన్స్ లో రాహుల్ గాంధీ నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మంచిర్యాల జిల్లా కార్యవర్గం శక్తి వంచనకు మించి పనిచేయడానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా అబ్జర్వర్ గా విచ్చేసిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ రహమతుల్లా హుస్సేన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క కార్యకర్తను నాయకునిగా తీర్చిదిద్దే క్రమంలో వారి బాధ్యతలను క్షుణ?ంగా పరిశీలించి రాష్ట్ర జిల్లా మండల బ్లాక్ టౌన్ పరిధిలలోని కాంగ్రెస్ పార్టీ పదవులు నియమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా,నియోజకవర్గ ప్రస్తుత మాజీ పిసిసి సభ్యులు,మున్సిపల్ కౌన్సిలర్లు,సర్పంచులు,ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్ ఎస్ యు ఐ తందిగా,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,మండల,బ్లాక్, టౌన్ అధ్యక్షులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ,సేవ దళ్, ఐ ఎన్ టి యు సి అలాగే అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారి జిల్లా కాంగ్రెస్ పదవుల కోసం దరఖాస్తులను డీసీసీ అధ్యక్షులకు సమర్పించారు.




## గని కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలుస్తాం

**....ఐఎన్టీయుసీ నాయకులు జనక్ ప్రసాద్**

**నస్పూర్, డిసెంబర్31, ప్రజా జ్యోతి :** గని కార్మికుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. బుధవారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో మీడియతో మాట్లాడుతూ, గతంలో సింగరేణిని పట్టించుకోకుండ వ్యవహరించింది బిఆర్ఎస్ ప్రభుత్వ మని తెలిపారు. ప్రస్తుతం బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు కార్మికులను ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని ఆరోపించడం దారుణమన్నారు. గతంలో కోట్ల రూపాలు సంస్థకు చెల్లించని వారు ప్రస్తుత ప్రభుత్వ అప్పులు చెల్లించాలని చేప్పడం ఎంటాని ప్రశ్నించారు. సింగరేణి సొమ్మును తమ సొంత ప్రాంతాలకు వాడుకున్న నాయకులు ఇప్పుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రైవేటు బీజం పడిందని అప్పుడు అపడం చేతకాని వారు ఇప్పుడు విమర్శలు చేయడం ఎంటన్నారు. గతంలో గని ప్రమాదాలు జరిగినప్పుడు సీఎం స్థాయిలో చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి వచ్చిన సందరభేలు ఉన్నాయని కాని బిఆర్ఎస్ వారు ఎంత మందిని ప్రమర్శించారో తెలపాలన్నారు. కార్మిక సమస్యలు పరిష్కరించని గుర్తింపు సంఘం మా పై అరోపణలు చేయడమా అన్నారు. గని కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రులను కలిసి మాట్లాడమని, త్వరలో పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసీ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, కలవేని శ్యాం, రవీందర్ రెడ్డి, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల అవస్థలు

**పట్టించుకోని ప్రభుత్వ పంతుళ్ళు**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థుల పట్ల సంబంధిత ఉద్యోగులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ లేకపోవడం పట్ల విద్యార్థులు మానసిక ఒత్తులకు గురవుతూ ఇంటి బాట పడుతున్న విద్యార్థులు ఇదే అదునుగా చూస్తూ ఆయా హాస్టల్లో ప్రైవేట్ విద్యార్థులను చేర్పిస్తూ ఆయా హాస్టల్ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న వైనం ఇందుకు సంబంధించి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గల ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థుల హాస్టళ్లకు సంబంధిత ఉద్యోగులు పట్టించుకోకపోవడం వల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం నెలకొంది ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న పేద విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా తల్లిదండ్రులు కొమరం భీం జిల్లాల్లో ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులు ఆయా హాస్టల్లో ఉద్యోగులు కల్పించకపోవడంతో అవస్థలు పడుతున్న విద్యార్థుల పట్ల సంబంధిత జిల్లా అధికారులు హాస్టల్లో పర్యటనలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉద్యోగ ధర్మాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది



# ఆదివాసీలు ప్రభుత్వ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి):** ఆదివాసీలు ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాల ను పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా పిలుపు ని చ్చారు. గుడిహత్నూర్ మండ లంలోని గర్కంపేట్ గ్రామంలో బుధవారం ఆదివాసీలకు దు ప్పట్ల పంపిణీ కార్యక్రమం లో కలెక్టర్పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్య, వైద్య రంగాల్లో ప్రభు త్వం అందిస్తున్న సేవలను నిర్ల క్ష్యం చేయకుండా వినియో గించుకోవాలన్నారు. పిల్లలు బడి బయట తిరగకుండా తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించి నాణ్య మైన విద్య అందేలా చూడాల ని సూచించారు. అలాగే గు ట్కా, తంబాకు వంటి దురల వాట్లను వీడి ఆరోగ్యాన్ని కాపా డుకోవాలన్నారు. గరిణీలు, బాలింతలు తప్పనిసరిగా ప్ర భుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలు పొందాలని, జ్వరాలు వంటి అనారోగ్య సమస్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్ ఎం పీల వద్ద చికిత్స తీసుకోవద్దని స్పష్టం చేశారు. జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో గత రెండు నెలల నుంచే మా రుమూల ఆదివాసీ గ్రామాలకు దుప్పట్లు పంపిణీ చేయాలని వివిధ శాఖల అధికారుల సహ కారంతో ప్రణాళిక రూపొందిం చినప్పటికీ, ఎన్నికల కోడ్ కార ణంగా కొంత జాప్యం జరిగింద ని కలెక్టర్ తెలిపారు. ఈ సంద ర్భంగా స్థానిక సర్పంచ్ మడావి కేశవ్, ఉపసర్పంచ్ భీంరావ్ గ్రా మ సమస్యలను కలెక్టర్ ద ృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూ లంగా స్పందించారు. సోమా ర్‌పేట్ నుంచి న్యూ సోమార్ పేట్‌కు మంజూరైన బీటీ రోడ్డు ను త్వరలోనే పూర్తిచేసేలా చ ర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. గర్కంపేట్ పంచా యితీకి అవసరమైన అన్ని ప్ర భుత్వ పథకాలు అందేలా జి ల్లా అధికారులు సమన్వయం తో పని చేయాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో అడిషన ల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రా జేశ్వర్, ఈవో మనోహర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీ ఎంహెచ్ వో నరేందర్ రాథోడ్, మం డల ప్రత్యేకాధికారి సునీత, డీ పీవో రమేష్, ఎంపీడీవో ఇంతి యాస్, ఎంపీవో దిలీప్, అధికారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం అంటే గుర్తుకొస్తున్నాయి...గ్రీటింగ్ కార్డులు




**అదిలాబాద్ టౌన్ డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ) :** నూతన సంవత్సరం అంటే ఒకప్పుడు చేతిరాత గ్రీటింగ్ కార్డులే మొదటి గుర్తు.. స్నేహితులకు నూతన సంవత్సరాలు తెలపడానికి గ్రీటింగ్ కార్డు కోసం పట్టణం మొత్తం తిరిగిన రోజులు..ఇప్పటికీ గుండెల్లో మొదలవుతున్నాయి.. ఒక్క కార్డు వెనుక దాగిన ప్రేమ.. ఇప్పుడు మొబైల్ స్క్రీన్ లో కనుమరువవుతుంది. వాట్సాప్ మెసేజ్లు, స్టేటస్లు శుభాకాంక్షలు గా మారాయి. హాలో మనుషుల స్పర్శ లేకుండా శుభాకాంక్షలు యాంత్రికంగా మారుతున్నాయి. ఒకప్పుడు కార్డు ఇవ్వడమే ఒక పండుగ ఉండేది. ఇప్పుడు అది కేవలం సీన్ చేసిన నోటిఫికేషన్ గా మిగిలిపోతుంది. కార్డుల మధ్య దాచుకున్న జ్ఞాపకాలు నిశ్శబ్దంగా నిద్రపోతున్నాయి. స్నేహితుల చిరునవ్వులు ఇప్పుడు ఫోన్ స్క్రీన్ వెనుక దాగిపోయాయి. ఈ న్యూ ఇయర్ మనం మళ్లీ మనసుతో శుభాకాంక్షలు చెప్పాల్సి సమయం వచ్చింది. గుర్తుకొస్తున్నాయి ఒక్కసారి క్యాలెండర్ మారితే ముందుగా గుర్తొచ్చేవి మొబైల్ కాదు పుస్తకాల్లో దాచుకున్న గ్రీటింగ్ కార్డులే నూతన సంవత్సర శు భాకాంక్షలు చెప్పడానికి ఒక్క కార్డు కోసం పట్టణం మొత్తం తిరిగిన రోజుల్లో గుర్తున్నాయా స్నేహితుడికి సరైన కార్డు దొరకాలని తపన అదే ఒక పండుగగా ఉండేది . ఆ కార్డు తెరిచినప్పుడు మనం రాసిన రెండు లైన్లు కాదు మన హ ృదయం తెరిచి నట్టు ఉండేది. గ్రీటింగ్ కార్డు విలువ కాదు అందులో రాసిన అక్షరాల విలువ మన ప్రేమ కనిపించేది . కొందరైతే స్వయంగా గ్రీటింగ్ కార్డును తయారుచేసి తెల్లని కాగితంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు మిత్రమా అని రాసేవారు. కార్డులో నీకు ఎప్పుడు మంచి జరగాలి అనే ప్రార్థన ఉండేది. ఇప్పటి హ్యాపీ న్యూ ఇయర్ కాపీ పేస్ట్ మెసేజ్ గా మారిపోయింది. పాత రోజుల్లో కొందరు నూతన సంవత్సరానికి ముందు రోజు స్నేహితులందరం కలిసి రాత్రి డివిడి ప్లేయర్ తో టీవీలో కొత్త సినిమాలు చూసేవాళ్ళం. అప్పుడు అదే ఆనందంగా ఉండేది. ఇప్పుడు అడ్వాన్స్ టెక్నాలజీ నెట్ తో ఫోన్లోనే అన్ని సినిమాలు, క్రికెట్ ఎవరి ఫోన్ లో వాళ్లే చూస్తున్న పరిస్థితి వచ్చింది. పాత రోజుల్లో క్రికెట్ అంటే అందరూ కలిసి టీవీల్లో చూసేవాళ్ళం. ఇప్పుడు టెక్నాలజీ, పని పెరిగిపోయింది. అందువలన కలవడానికి వీలు కావడం లేదు. పాత రోజులే బాగున్నాయి. ముందు నూతన సంవత్సరం రాకముందే నాకు ఒక కార్డు ఇవ్వవా అని అడిగే స్నేహితులు ఉండేవారు. ఇప్పుడు రాత్రి 12:00 కి స్టేటస్ చూసి వాళ్ళు ఉన్నారు అని గుర్తు పెట్టుకుంటున్నాం. ఆ కార్డుల మధ్య స్నేహం ఉండేది స్పర్శ ఉండేది స్వఛమైన మనసు ఉండేది. ఇప్పటి శు భాకాంక్షలు సిగ్నల్ ఉంది . వైఫై ఉంది. కానీ మనసు లేదు ఆ కార్డులు ఇప్పుడు పుస్తకాల మధ్య నిశబ్దంగా నిద్రపోతున్నాయి వాటిని చూస్తే గతం పలకరిస్తుంది. ఇంకో ఏడాది కూడా మనం కలిసే ఉంటాం అని మనం రాసుకున్న మాటలు ఇప్పుడు ఎందుకో మనల్ని వెతుకుతున్నట్టుగా అనిపిస్తున్నాయి గుర్తొస్తున్నాయి. ఒక్క కార్డు ఇచ్చినప్పుడు వచ్చిన చిరునవ్వులు. ఇప్పుడు మొబైల్ స్క్రీన్ లో కనబడటం లేదు. ఈ నూతన సంవత్సరం ఒక్క మెసేజ్ కాదు. ఒక చిన్న కాడ అయినా మళ్లీ ఎవరికైనా ఇవ్వండి మీ చేతి రాతలు ఒక హ్యాపీ న్యూ ఇయర్ అని రాసి ఇవ్వండి. ఆ కార్డు కన్నీళ్ల కంటే విలువైన చిరునవ్వులు పుట్టిస్తుంది ఎందుకంటే గ్రీటింగ్ కార్లు కాగితాలు కావు అవి మన గుండెల్లో దాచుకున్న మనుషులు.. గ్రీటింగ్ కార్డులు అంతరించిపోయిన ఇప్పటికి కొన్ని పాఠశాలలో పిల్లలు కొందరు గ్రీటింగ్ కార్డులు ఇచ్చుకుంటూ హ్యాపీ న్యూ ఇయర్ అని స్నేహాన్ని చాటుకుంటూన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు, గురువులు, హ్యాపీ న్యూ ఇయర్ ని పిల్లలకు ఒక వాట్సాప్ మెసేజ్ ల కాకుండా, గ్రీటింగ్ కార్డు ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు సందేశాన్ని తెలియ పరచాలని, ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నాం.

**దత్తు. ( ప్రజాజ్యోతి ) ఆదిలాబాద్ టౌన్..**



# సిర్పూర్ (టి)మండల కేంద్రం లో 19 మంది గిరిజన లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు

**ఎంపీఓ వినోద్ కుమార్ తో కలిసి పంపిణీ చేసిన సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు**

**పాల్గొన్న సర్పంచ్ నాగమణి, ఉపసర్పంచ్ ప్రశాంత్**

**డిసెంబర్ 31, సిర్పూర్ (టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర(టి)మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు 19 మంది గిరిజన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మండల పంచాయత్ అధికారి వినోద్ కుమార్,సిర్పూర్ (టి) సర్పంచ్ నాగమణి, ఉపసర్పంచ్ దుర్గం ప్రశాంత్, పారిగావు సర్పంచ్ రాజక్క, లక్షింపూర్ సర్పంచ్ రాందాస్, ఆ చెల్లి సర్పంచ్ రాచర్ల రజినిలతో కలిసి పంపిణీ చేసిన సిర్పూర్(టి) శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ రావు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు అందరూ వెంటనే ఇళ్ల పనులు మొదలుపెట్టాలని లేని పక్షంలో వారి మంజూరు పత్రాలు రద్దుచేసి వేరే వారికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.కేవలం గిరిజనుల కోసమే తాను ముఖ్య మంత్రితో మాట్లాడి 500 అదనపు ఇండ్లు మంజూరు చేయించానని, గిరిజనులు శాశ్వత నీడ పొందేందుకు సహకరిస్తున్నామని అన్నారు. అలాగే మండలంలో ఉన్న పెండింగ్ సమస్యల పరి ష్కారం కోసం క ృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు సంతోష్, మానేపల్లి శ్రీను,సవంతబాయి,ఉప సర్పంచ్లు భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖకు సహకారం అందించిన మీడియాకు ధన్యవాదాలు

**జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు**

**మంచిర్యాల, 31, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పాత మంచిర్యాల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో ఈ సంవత్సరము జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ఆరోగ్య సేవల పైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు, విలేకరులు వైద్య ఆరోగ్యశాఖకు ఎంతో విలువైన సమయాన్ని ఇచ్చి ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వారు ప్రజలలో జాగ ృతిని కల్పించారన్నారు. అదేవిధంగా కష్టసుఖాలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడం, అవగాహన కార్యక్రమాలను కల్పించడము, ప్రజలలో వైద్య ఆరోగ్య సేవల పైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడంలో సాయపడ్డ వారి బాధ్యతలను మాకు సరైన రీతిలో అందించిన విలేకరులందరికీ వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా ఈ సంవత్సరము ఆరోగ్యంగా ఐశ్వర్యంగా ఉండాలని కోరుకుంటు న్నట్లు తెలిపారు. ఇదేవిధంగా మా జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు మీ వంతు సహకారం అందించాలని కోరుకుంటున్నామని మంచిర్యాల జిల్లా మాస్ మీడియా అధికారిబుక్క వెంకటేశ్వర్ తెలిపారు.



# ముదిరాజ్ మహాసభ జిల్లా యువజన విభాగం అధ్యక్షుని గా కంచం లక్ష్మణ్

**సిరికొండ, డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ యువజన విభాగం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షునిగా సిరికొండ కు చెందిన కంచం ల క్ష్మణ్ నియమితులయ్యారు. బుధవారం హైదరాబాద్ లో తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ కార్యాలయంలో జరి గిన సమావేశంలో రాష్ట్ర కార్య వర్గం కొంచం లక్ష్మన్ ను అదిలా బాద్ జిల్లా అధ్యక్షుడిగా నియ మించింది. మన ముదిరాజ్ మ హాసభ ఆదిలాబాద్ జిల్లా యు వజన విభాగం (యూత్ జిల్లా) అధ్యక్షులు గా తనను మన ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముది రాజ్ నియామక పత్రం అందజే శారు. ఈ అవకాశం ఇచ్చిన యువజన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరాగోని రాజు ముదిరాజ్ కి, రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ కి, రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి సైలెంద్ర శివ య్యకి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మద్దెల సంతోష్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కి, అఖిల భారత కొలి సమాజ్ ఉ ప



అధ్యక్షులు భోజ్జా నారాయ ణ ముదిరాజ్ కి ఆదిలాబాద్ పట్టణ అధ్యక్షులు ధరవేణి రా ము ముదిరాజ్, ప్రధాన కార్యద ర్శి దర్శ రవి ముదిరాజ్ లకు పట్టణ ముదిరాజ్ నాయకుల కు, జిల్లా ముదిరాజ్ నాయకు లకు ధన్యవాదములు మీ కం చం లక్ష్మన్ ముదిరాజ్ మన ముదిరాజ్ మహాసభ యువ జన ఆదిలాబాద్ జిల్లా అధ్య క్షులు కు ధన్యవాదాలు తెలిపారు.

# ఆరోగ్య పాఠశాలల్లో విద్యార్థు లు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 31, (ప్రజా జ్యోతి):** ఆరోగ్య పాఠశాలలోని ఆరు సూత్రలను విద్యార్థులు నిరం తరం అవలంభించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బు ధవారం జిల్లా పరిషత్ సమావే శ మందిరంలో ఆరోగ్య పాఠశా ల కార్యక్రమంపై సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు పలు నాటి కలు, సాంస్క ృతిక కార్యక్రమా లు, ఉపన్యాసలతో ఆలరించా రు. అనంతరం ఆరోగ్య పాఠశా ల ప్రముఖ్యతను తెలియజేసే లా ఉపాధ్యాయులు విద్యార్థు లతో తయారు చేయించిన టీ ఎల్ఎంలను ప్రదర్శించగా కలె క్టర్ తిలకించి వారిని అభినం దించారు. ఈ సందర్భంగా జి ల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వి ద్యార్థులను మంచి ఆరోగ్య అలవాట్లవైపు మళ్లించేందుకు చెడు వ్యాసనల దూరంగా ఉం చడం కోసం ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టా మన్నారు. విద్యార్థుల్లో సెల్ౌ కాసారేన్స్ పెంచడంతో పాటు పౌష్టికాహారం, మదాకద్రావ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్ర భావం గురించి తెలియజేయ డం జరుగుతుంద న్నారు. ప్రతి నెల స్టూడెంట్స్ చాంప్లను ఎం పిక చేసి ప్రోత్సహిస్తున్నామ న్నారు. అలాగే జనవరిలో ఆ రోగ్య పాఠశాలపై పరీక్ష నిర్వ హించి ప్రతిభ కనబర్చి విద్యా ర్థులకు నగదు. బహుమతు లను అందించడం జరుగు తుందన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంతో విద్యార్థులు కూడా ఉత్సహం గా ఉంటారన్నారు. తద్వారా చదువుల్లో ఏకగ్రత పెరిగి మం చి ఫలితాలు వస్తాయన్నారు. దీని కారణంగా విద్యార్థులు అ నుకున్న లక్ష్యాలను చేరుకొవ చ్చని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లాలోని గ్రామీణ, ప ట్టణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పా ఠశాలల పనితీరు,



నిర్వహణ, ఇతర ప్రమాణాల ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎం.పి.యు.పి.ఎస్, జమ్దాపూ ర్ (ఆదిలాబాద్ రూరల్), గిరి జన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, వికాసం, ఉట్నూర్, ఎం.పి.పి. ఎస్ , యాపల్గూడ (ఆదిలా బాద్ రూరల్) మహాత్మ జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ జూని యర్ కాలేజీ (బాలికలు), మా వల,గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్ (బాలురు), ఝరి (గాదిగూడ) జెడ్.పి.హెచ్.ఎస్, హస్నాపూర్, ప్రభుత్వ ప్రాథమి క పాఠశాల, బాలక్ మందిర్ (ఆదిలాబాద్ అర్బన్), ప్రభు త్వ యు.పి.ఎస్, ఖానాపూర్ స్ట్రీట్ (ఉర్దూ మీడియం), (ఆది లాబాద్ అర్బన్) ,పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంస పత్రాలను కలెక్టర్ అందించా రు. అనంతరం స్టూడెంట్ ఛాం పియన్ లకు కలెక్టర్ ప్రశంస పత్రం, టీ– షార్ట్ ను అందజేశా రు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇం చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఆరోగ్య పాఠశాల కో ఆర్డినేటర్ అజయ్, ఉపాధ్యా యులు తిరుపతి, అధికారు లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, లు పాల్గొన్నారు.

# ముస్లిం ఏక్తా సంఘం కు ప్రభుత్వ సహాయ సహకారాలు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్**



**నిర్మల్, డిసెంబర్ 31 ( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ మైనార్టీ వెలేౌర్ మైనార్టీ ఫైనస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సొసైటీ సమక్షంలో టైలరింగ్ కోచింగ్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ మైనార్టీస్ వెలేౌర్ డిపార్ట్మెంట్ తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్ కోర్స్ ని తెలంగాణ ముస్లిం ఏక్తా సంఘం తరపున అధ్యక్షులు షేక్ ముజాహిద్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మహిళలకు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హాల్లో సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంసీఏ లింగన్న,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, హజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ముఫ్తీ ఇలియాస్, సొసైటీ గౌరవ అధ్యక్షులు హబీబ్ జిలాని, వసీం షకిల్, అమీన్ పటేల్ ,మోసిన్ చౌశ్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ మన్సూర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జావిద్,సొసైటీ ఉపాధ్యక్షులు సాజిద్ , అఫ్రోజ్ పాషా ఖాన్,అమన్, జుబేర్, ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, జాఫర్ , నవీద్, అర్షద్, తదితర సభ్యులు ఈ సర్టిఫికెట్ పంపిణీలో పాల్గొన్నారు.



# గిన్నిస్ రికార్డు నృత్యంలో సాన్వి

**నిర్మల్, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని జే వి ఎన్ ఆర్ స్కూల్ లో చుదువుతున్న రోహిదాస్ రజిత దంపతుల కుమార్తె సాన్వి హైదరాబాద్ లోని భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి కళావైభవం కార్యక్రమంలో కూచిపూడి న ృత్య ప్రదర్శనలో భాగంగా అదుతేమైన న ృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకుని అలరించింది. ఒకేసారి వేలాది మంది కళాకారులతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా గిన్నిస్ రికార్డు సాధించడంతో నిర్వాహకులు విద్యార్థిని సాన్వి కి గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ తో పాటు ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఈ సందరరేగా గిన్నిస్ రికార్డు న ృత్యంలో పాల్గొన్న ఈ చిన్నారి సాన్విని పలువురు అభినందించారు.

# తాత్కాలిక విరమణ

**నిర్మల్ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి ):**నిర్మల్ జిల్లా కేంద్రంలో గత తొమ్మిది రోజులుగా నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షను పాలకులు,అధికారులు ఇచ్చిన హామీ మేరకు మా నిరసన తాత్కాలిక విరమణ చేయడం జరిగింది. మా ఆవేదనను, ఆరాటాన్ని అర్థం చేసుకొని తొమ్మిది రోజులపాటు మేము చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన పార్టీలు, సంఘాలు, సంస్థలు,నాయకులు బాధ్యులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన నిర్మల్ ప్రెస్ క్లబ్.



# మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి

**జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రితేష్ రాథోడ్**



**ఖానాపూర్ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి ) :** రానున్న రోజుల్లో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేయాలని నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్ అన్నారు బుధవారం ఖానాపూర్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సమావేశం నిర్వహించారు పార్టీ కార్యకర్తలు ఎంత ఏకమై అభ్యర్థుల గెలుపులకు క ృషి చేయాలని కోరారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్ జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్ రెడ్డి, మాదిరే శ్రీను, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, మహిళా మోర్చా నాయకురాలు బొప్పరపు సత్యవతి గోలి మాధవీలత సీనియర్ నాయకులు అనిల్ రావు కొండవేణి రమేష్ దాసరి శ్రీనుమేకల నరసయ్య,సుధాకర్ శ్రవణ్,నారాయణ, అజయ్, సందీప్, ప్రశాంత్,అసం సాయి, అన్నపెన్న శేఖర్,పంబల ప్రశాంత్,భీమన్న, మహేష్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు అనంతరం మున్సిపాలిటీ ఎన్నికల్లో అడ్డదారిన గెలిచేందుకు అడ్డదరణ నమోదు చేసుకున్న వారి ఓటు హక్కునుగుర్తించి ఓటర్ జాబితా నుంచి తొలగించాలని ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ కు వినతి పత్రం అందజేశారు

# జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరి మ ృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

లింగల గణపురం : జనగామ- సూర్యాపేట జాతీయ రహదారిపై లింగాల గణపురం మండలం వడిచర్ల సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మ ృతి చెందారు. ఎస్ఐ బండి శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని విజయవాడకు చెందిన సయ్యపురాజు, రాంప్రసాద్, లవ కుమార్, శరత్ కుమార్ రామగుండంలో జరిగిన ఈవెంట్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. వడిచెర్ల సమీపంలో జనగామ వైపు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపారు. ఈ క్రమంలో నిద్రమత్తులో ఉన్న కారు డ్రైవర్ డీసీఎంను గమనించకుండా ఎదురుగా వెళ్లి ఢీకొట్టాడు. ఈ సంఘటనలో కారులో ఉన్న విజయవాడ చెందిన సయ్యపురాజు విషు?వర్ధన్ అలియాస్ బబ్లు(32) అక్కడికక్కడే మ ృతి చెందాడు. మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా జనగామ హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మున్సిపాలిటీ ఎన్నికల ముసాయిదా ఓట్ల జాబితా తయారీపై సమీక్ష సమావేశం

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ఖానాపూర్ డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి )** జిల్లాలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా జనవరి 1వ తేదీన సంబంధిత నోటీసు బోర్డులపై ప్రచురించడం జరుగుతుందని వివరించారు. జాబితాలో పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే, నిబంధనల ప్రకారం సకాలంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. వారి ద్వారా వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్ల వారీ



తుది ఓటర్ల జాబితాను 2026 జనవరి 10వ తేదీన ప్రచురించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, సమగ్ర ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అప్పల గణేష్, శ్రావణ్ రెడ్డి, అజంబిన్ యహీయా, రాము, సయ్యద్ హైదర్, నాందేడపు చిన్ను, భరత్వి, జయ్, మజార్, వినోద్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలకు ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు బొజ్జు పటేల్ వెల్లడి**

**ఖానాపూర్ డిసెంబర్ 31( ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ లోని నియోజకవర్గ ప్రజలకు శ్రేయోభిలాషులకు కార్మిక కర్షకులకు అధికార అనధి కారులకు మహిళా సంఘాలకు కార్మికులకు ప్రజాప్రతినిధులకు 2026 ఆంగ్ల నూతనసంవత్సరం శుభాకాంక్షలు ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు బొజ్జు పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో ఆదరించిన విధంగానే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఇదే జోష్లో అధికార పార్టీ అభ్యర్థులను అభ్యర్థులనుగెలిపించాలని,రానున్న రోజుల్లో ప్రజా ప్రభుత్వంలో పల్లెల తో పాటు పట్టణాల అభివ ృద్ధికి సహకరించాలని ఈ సందరరేగా కోరారు నియోజకవర్గంలో ప్రజలు శాంతి సౌభాగ్యాలతో మెలగాలని తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నట్లు "ప్రజా జ్యోతితో " ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు

# నయా జోష్... 2026

అనంత విశ్వంలో కాలచక్రపు పొత్తిళ్లోకి 2025 సంవత్సరం చేరిపోయింది. ఎన్నో తీపి చేదుగుర్తులను మనకు వదిలి మరలిపోయింది. ఆనందోత్సహాలను, నూతనోత్తేజాన్ని నింపి కొత్త అనుభూతుల్ని పంచేందుకు 2026 మన ముగింట నిలిచింది. గత చరిత్రతో కూడిన వర్తమాన అంశాల అనుభవాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపంలో అందించేందుకు నూతన సంవత్సరం వచ్చింది. ఈక్రమంలో డిసెంబరు 31ని చిరకాలం గుర్తుండి పోయే ఓ కమ్మని తీపిగుర్తుగా ఘనంగా జరుపుకోవడానికి పట్టణమంతా సిద్ధమైంది. వస్తువుల కొనుగోళ్లతో మార్కెట్‌లో సందడిగా కనిపించింది. రాత్రి 12 గంటల సమయంలో వేడుకలు జరుపుకోవడానికి యువతతో పాటు అన్నివర్గాల ప్రజలు సంసిద్ధులయ్యారు. కళాశాలలు, గురుకులాలు, వసతి గ ృహాల్లో రాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు సిద్ధం చేసుకున్నారు. జవేడుక అంటేనే జోష్, ఎంజాయ్. మధ్యాహ్నం నుంచే మాంసం విక్రయాలు కొనసాగగా మద్యం షాపుల వద్ద సందడి కనిపించింది. పార్టీలు జరుపుకోవడానికి వేదికలను వెతుక్కున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు విభిన్న వంటకాలను తెప్పించుకొని రుచులు ఆస్వాధించారు. జిల్లా అంతా పలు చోట్ల ఏర్పాట్లు చేసిన కేకుల దుకాణాలు, బేకరీల వద్ద యువత, విద్యార్థుల సందడి కనిపించింది. వస్త్ర నిలయాలు, వ్యాపార సంస్థల వద్ద మహిళలు తమకు నచ్చిన వస్త్రాలు, వస్తువులు, రంగురంగుల ముగ్గులను కొంటూ కనిపించారు. ద్విచక్రవాహనాలపై కుర్రకారు షికారు చేస్తూ హ్యాపీ న్యూయర్ అంటూ అరుపులతో ఎంజాయ్ చేశారు.